
andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.3 కనిష్ఠం 13.2



ఆదిలాబాద్
జిల్లా వార్తలు

5

శుక్రవారం 24 జనవరి 2025



- వేటగాళ్ల ఉచ్చుకు చిక్కి బలవుతున్న వన్యప్రాణులు
- ఇటీవల ఉట్నూర్‌లో చుక్కల దుప్పిని చంపి మాంసాన్ని ఆరబెట్టిన నిందితుడు
- అడవి జంతువుల సంరక్షణపై కరువవుతున్న నిఘా
- కేసులు నమోదు చేస్తూ దర్యాప్తు పేరిట కాలయాపన
- పునరావృతమవుతున్న ఘటనలు
- అడ్డుకట్ట వేయని అధికారులు

టైగర్‌జోన్‌లో ఆగని వేట

• చుక్కల దుప్పిని చంపి మాంసాన్ని ఆరబెట్టిన ఆనవాళ్లు (ఫైల్)

ఆదిలాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కవ్వాల్ అభయారణ్యంలో యథేచ్ఛగా వన్యప్రాణుల వేట కొనసాగుతునే ఉంది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో అడవి జంతువుల వేట ఘటనలు తరుచు వెలుగు చూస్తూనే ఉన్నాయి. ఇటీవల ఉట్నూర్ మండలం ఉమాపతి కుంట గ్రామ అటవీ పరిసర ప్రాంతంలో చుక్కల దుప్పిని చంపి మాంసాన్ని ముక్కలు చేసి చేనులోనే ఆరబెట్టుకున్న ఘటన చోటుచేసుకుంది. దీన్నిబట్టి చూస్తుంటే అటవీ అధికారుల నిఘా వైఫల్యం ఎంత అధ్వానంగా ఉందో తెలుస్తూనే ఉంది. జిల్లా అడవుల విస్తీర్ణంలో బీర్సాయిపేట, సిరిచెల్మ రేంజ్‌పరిధిలో మొత్తం కవ్వాల్ అభయారణ్యం (కేటీఆర్) పరిధి 42723 హెక్టార్లలో విస్తరించి ఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది. గతంలోనూ బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ మండలాల పరిధిలోని అడవుల్లో వేటగాళ్లు ఉచ్చును అమర్చి చిరుతపులి, దుప్పిని హతమార్చిన ఘటనలున్నాయి. పలు గ్రామాల్లో కొందరు వేటగాళ్లు ముఠాలుగా ఏర్పడి వన్యప్రాణులను హతమార్చుతూ గుట్టుచప్పుడుకాకుండా పట్టణ ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. వేసవి సమీపిస్తుండడంతో అటవీ ప్రాంతంలో నీటి జాడలు అడుగంటుక పోవడంతో దాహం కోసం అల్లాడుతూ వన్యప్రాణులు మైదాన ప్రాంతాలకు తరలివస్తున్నాయి. దీన్ని పసిగడుతున్న వేటగాళ్లు వన్యప్రాణులకు మాటువేసి అంతమొందిస్తున్నారు. అటవీ ప్రాంత సమీపంలోని చెరువులు, కుంటలు, వాగుల్లో నీళ్లను తాగేందుకు వస్తున్న దుప్పులు, జింకలు, కొండగొర్రెలు, మనుబోతులను వేటాడి హతమారుస్తున్నారు. దొరికితే దొంగ లేక పోతే దొర అన్న చందంగా జంతువుల వేట జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏదైనా సమాచారం వస్తేనే అధికారులు హడావుడి చేస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో వన్యప్రాణుల వేటకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

• టైగర్‌జోన్‌లో జన సంచారం

జిల్లా అడవుల్లో అడవి జంతువులకు రక్షణ కరువవుతుందన్న ఆరోపణలు వస్తున్నాయి. నిత్యం ఎక్కడో ఓ చోట వేటగాళ్ల ఉచ్చుకు చిక్కి వన్యప్రాణులు బలవుతున్నాయి. పంట పొలాల్లో అడవి జంతువులు సంచరిస్తున్నట్లు తెలిసిన అటవీ శాఖాధికారులు అడవులకు మళ్లించడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మారుమూల గ్రామాల్లో రైతులు అడవీ జంతువుల నుంచి తమ పంటలను కాపాడుకునేందుకు రాత్రివేళల్లో విద్యుత్ తీగలను అమర్చడంతో వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. అసలు కవ్వాల్ టైగర్‌జోన్‌లోకి జనసంచారం పూర్తిగా నిషేధమైన కలపస్మగ్లర్లతోపాటు ఇసుక మాఫియా సంచారం పెరిగిపోతూనే ఉంది. సాధారణంగా వేసవి సమీపించడంతో అడవులు ఆకురాలి పలుచబడుతాయి. అలాగే దాహం తీర్చుకునేందుకు నీటి జాడలను వెతుకుంటూ బయటకు వచ్చే అవకాశాలుంటాయి. సరైన ఆహారం, నీటి వసతి, ఆవాసం కల్పించక పోవడంతోనే అడవుల నుంచి వన్యప్రాణులు తరుచూ బయటకు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. నిరంతరం అడవీ జంతువుల కదలికలను పసిగట్టి వాటి సంరక్షణ చేపట్టాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

• స్పెషల్ సర్కిల్ ఉన్నా..

వన్యప్రాణుల సంరక్షణకు 2014లోనే జిల్లాలో స్పెషల్ సర్కిల్‌ను ఏర్పాటు చేశారు. దీంతో వన్యప్రాణుల సంరక్షణపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు.అయిన వన్యప్రాణుల వేటకు అడ్డుకట్ట పడడంలేదు. పులులతో పాటు చుక్కల దుప్పి, మనుబోతు, చిరుతపులి ఇతర అరుదైన జంతువులను వేటగాళ్లు హతమార్చుతూ అంతమొందిస్తున్నారు. వన్యప్రాణుల ఆనవాళ్లను భద్రపరిచే బాధ్యత డీఎఫ్‌ఓ, ఎఫ్‌డీఓలు తీసుకోవాల్సి ఉంటుంది. దీనిపై 2018లో ప్రభుత్వం ప్రత్యేక సర్క్యులర్‌ను జారీ చేసినా అది ఎక్కడ అమలైనట్లు కనిపించడం లేదు. కిందిస్థాయి సిబ్బందికే భద్రపరిచే బాధ్యతలు అప్పగించడంతో కోర్టు కేసులు పూర్తయ్యే వరకు సాక్ష్యాధారాలు కనిపించకుండా పోతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులతో వేటగాళ్లకు కఠినమైన శిక్షలు పడడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వన్యప్రాణులను హతమార్చుతున్న వారిపై యూడీఆర్ కేసులను మాత్రమే నమోదు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అయితే వన్యప్రాణుల మాంసానికి భారీగా డిమాండ్ ఉండడంతో ముందస్తు ఆర్డర్లను తీసుకుంటున్న వేటగాళ్లు అనుకున్న విధంగానే మాంసాన్ని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా శని, ఆదివారాల్లో ఎక్కువగా వన్యప్రాణుల వేటకు ఎగబడుతున్నట్లు తెలుస్తోంది.



జాతర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి

ఆంగ్ల భాషపై ఆసక్తిని పెంచాలి: పీవో

ఉట్నూర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఆంగ్ల భాషపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేందుకు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో తీసుకుంటున్న చర్యలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బుగుప్తా సమీక్షించారు. గురువారం ఉట్నూర్‌లోని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిక్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో కొనసాగుతున్న ఇంగ్లీష్ కార్యక్రమం అమలుకు సంబంధించిన పురోగతిని ఐటీడీఏ పీవోకు ఏసీఎంవో జగన్, విభ ప్రోగ్రాం మేనేజర్ వీర నారాయణ కార్యక్రమానికి సంబంధించిన తాజా వివరాలు, వివిధ పాఠశాలలో నిర్వహిస్తున్న పోటీలు, విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషపై ఆసక్తిని పెంపొందించే విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో గెలుపుదండాలను (ట్రోఫి) ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఏసీఎంఓ జగన్, విభా ప్రోగ్రామ్ మేనేజర్ వీరనారాయణ, ఎల్ఎఫ్‌డబ్ల్యు టీమ్ సభ్యులు విజయ్‌కుమార్, లక్ష్మణ్, ప్రశాంత్, పాల్గొన్నారు. ఇంగ్లీష్ సాహిత్య కార్యక్రమానికి సంబంధించి పీవోతో వివరంగా చర్చించి ప్రతిపాదనలు సమర్పించగా ఐటీడీఏ పీవో కార్యక్రమం విజయవంతంగా కొనసాగించేందుకు తగిన మార్గదర్శకాలను అందజేసి విద్యార్థుల్లో భాష నైపుణ్యాలు, సాహిత్యఆసక్తి పెంపొందించాలని సూచించారు.

మైసమ్మ జాతర పోస్టర్లను ఆవిష్కరించిన పీవో

మంచిర్యాల జిల్లాలోని గాంధారి ఖిల్లా మైసమ్మ మహాజాతర పోస్టర్లను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా ఆవిష్కరించారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ ప్రాజెక్టుదారి క్యాంపు కార్యాలయంలో నాయకపు తెగ గిరిజనులతో కలిసి మాఘశుద్ధ పౌర్ణమి (దేవుళ్ల పున్నమి) ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో జరిపే ఆదివాసీల ఆరాధ్య దైవం గాంధారి మైసమ్మ జాతర పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయక్‌పోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దిభార్గవ్, ఆదివాసీ నాయకులు లొడం రాజ్కుమార్, మారినేని భూమేష్, దైనేనిరమేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో తగ్గుముఖం పట్టిన చలి

ఆదిలాబాద్, జనవరి23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చలితీవ్రత కొంత తగ్గుముఖం పట్టింది. గురువారం జిల్లా సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత 32.3 కాగా, కనిష్ఠంగా 13.2 డిగ్రీలుగా నమోదైంది. అలాగే బేల మండలంలో 11.1, బోథ్‌లో 11.3, జైనథ్‌లో 12.3, ఉట్నూర్‌లో 12.8, సిరికొండలో 12.9, తాంసిలో 13.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవయ్యాయి. పగలంతా బానుడి భగభగలు కనిపిస్తున్న సాయంత్రం, ఉదయం వేళల్లో చలి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఫిబ్రవరి రెండవ వారం వరకు చలి ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు. భిన్నమైన వాతావరణ పరిస్థితులతో పంటల ఎదుగుదలపై ప్రభావం పడుతుందని రైతులు చెబుతున్నారు. అలాగే వాతావరణంలో మార్పులు రావడంతో సీజనల్ వ్యాధుల ముప్పుపొంచి ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

నేడు జిల్లాకు రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ

ఆదిలాబాద్‌అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటైన రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ శుక్రవారం జిల్లాకు వస్తున్నట్లు మాజీమంత్రి జోగురామన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా కమిటీ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాకేంద్రంలో శుక్రవారం ప్రత్యేక బస్సులో పర్యటిస్తుందని పేర్కొన్నారు. రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ మొదటిసారి చైర్మన్‌మాజీ మంత్రి నీరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో 9మంది సభ్యులో కూడిన కమిటీ జిల్లాలో పర్యటించనుందని తెలిపారు.



చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

• బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ, జనవరి, 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేశవపట్నంలో సీసీ రోడ్ల పనులు, గేర్జం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో పచ్చగా మారిన పల్లెలు కాంగ్రెస్ పాలనలో ఎడారిగా మారాయాని అన్నారు. పల్లెల్లో దోమల బెడదతో, మలేరియా, చికున్‌గున్యా, విష జ్వరాలతో మంచానికి పరిమితం అవుతున్నారన్నారు. అనంతరం భీమన్న గుట్టను సందర్శించి అక్కడినుంచి ఫస్ట్‌స్టెప్ పాఠశాలలో చిన్నారులతో ముచ్చటించి చిన్నారులతో కలిసి క్రికెట్ అడి సరదాగా గడిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఎనుగు కృష్ణారెడ్డి, నాయకులు శిరీష్‌రెడ్డి, పాండు, సుభాష్, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

ఆదిలాబాద్‌రూరల్, జనవరి23 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ మున్సిపల్ కార్మికులు గురువారం తెల్లవారుజామున కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. 2 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలతోపాటు పీఎఫ్ డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. అనంతరం అధికారులు కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు నిరసన విరమించారు.

మహనీయుల పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం

ఉట్నూర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడందెబ్బ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమన్వయ కర్తగా పుర్కబాపురావ్ ఎన్నికయ్యారు. గురువారం వరంగల్‌లో జరిగిన తుడందెబ్బ రాష్ట్ర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పురకబాపురావ్ వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఉద్యమాలకు వీరతిలకం దిద్దినచరిత్ర ఉందని, మావా నాటే మావరాజ్, జల్‌జంగల్ జమీన్ నినాదంతో నిజాంకు వ్యతిరేకంగా బానిస సంకెళ్లవిముక్తి కోసం భూమి భుక్తి దోపిడి పీడనాల విముక్తి కోసం పోరు చేసిన త్యాగముందని బాపురావు అన్నారు. ఇప్పుడేమో నీళ్ల నిధులు నియమకాల కోసం సాధించుకున్న రాష్ట్రంలో ఆదివాసులకు అనుకున్న లక్ష్యం నేరవేరలేదని అందుకే మరో సంగ్రామానికి సిద్ధం కావడం కోసమే ఉమ్మడి జిల్లాల్లో ఆదివాసీ ప్రజలు ఎక్కువగా ఉన్నందున వారి పక్షన పోరాట సంకల్పంతోనే ఉద్యమానికి శ్రీకారం చుడుదామన్నారు. ప్రధానమైన సమస్యలపై ఉమ్మడిజిల్లాల నుంచి కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ బుర్సపోచ్చయ్య, కో కన్వీనర్లు సిద్దబోయినలక్ష్మీనారాయణ, కొడప నగేష్, జీ.రవీందర్, రాగబోయిన రవి, సోమరాం మూర్తి, ఇర్పవిజయ, మహిళా సంఘం కన్వీనర్, గుగ్గుల కోటయ్య, జి.రఘు, ఆలంకిషోర్, కుమార్, పత్రిక పద్మ, మడే భూపతి, సోయం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

• ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్‌రూరల్, జనవరి23 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేలా కాకుండా ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ నిర్వహించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని మహాలక్ష్మివాడలో చెడిపోయిన సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.85లక్షలు, రూ.30లక్షలతో సీసీ రోడ్లు, సైడ్‌డ్రైన్, రూ.కోటితో మంచి కోసం ఓహెచ్ఎస్ఆర్ నీటి ట్యాంక్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. కాలనీకి వచ్చిన ఆయనకు కాలనీవాసులు స్వాగతం పాలికారు. అనంతరం నాయకులతో కలిసి పనులను ప్రారంభించి నాణ్యత పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వపరంగా మంజూరైన పనుల్లో నాణ్యత పాటించేల చూడాలన్నారు. పట్టణంలోని అనేకవార్డుల్లో సమస్యలున్నాయన్నారు. మంజూరైన రూ.11 కోట్లతో దశాలవారీగా ప్రాధాన్య క్రమంలో వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అమృత్‌పథకంలో రూ.300కోట్లతో అండర్ డ్రైనేజీ, పైప్‌లైన్ తోపాటు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు కేశవ్, మహేందర్, ఆదినాథ్, స్వప్నిల్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగతో ఎమ్మెల్యే భేటీ

ఎస్సీ వర్గీకరణ సన్నాహక సమావేశానికి ఆదిలాబాద్ వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఘనంగా సత్కరించారు. పట్టణానికి వచ్చిన మందకృష్ణ మాదిగ ఎమ్మెల్యే ఆహ్వాన మేరకు పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వర్గీకరణతోపాటు జిల్లాకు సంబంధించిన రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం పాల్గొన్నారు.



మందకృష్ణ మాదిగను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

గ్రామాల్లో బీజేపీ సంవిధాన్, గౌరవ్ అభియాన్

ఉట్నూర్, జనవరి23 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ చేపట్టిన సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్‌లో దళితబస్తీలోని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రాథోడ్‌రితేష్ జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని జిల్లా పద్మశాలి సంఘం నేతలు సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారుడు నరేందర్‌రెడ్డికి విన్నవించారు. జిల్లా పద్మశాలి సంఘం నాయకులు బొమ్మకంటి రమేష్, మోర ఆశన్న, బూర్ల శంకరయ్య, గంగన్న, ఆశన్నలు కలిసి గురువారం హైదరాబాద్‌లో నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు.

ప్రజాపాలనలో ప్రజలందరికీ మేలు

• బీఆర్ఎస్ నాయకుల దొంగ నాటకాలను ప్రజలెవరూ నమ్మకండి : కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజేందర్

నేరడిగొండ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు రాష్ట్రమంతటా గ్రామసభలు నిర్వహిస్తోందని, దీంతో ప్రజలందరికీ మేలు జరుగుతుందని బోథ్ నియోజకరవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని పేదలకు లబ్ధి చేకూర్చడానికి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలందరూ గ్రామసభలో పాల్గొని దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆడేగజేందర్ గ్రామసభలో పాల్గొని ప్రజలతో మాట్లాడి దరకాస్తులు తీసుకుంటున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కొంత మంది బీఆర్ఎస్ నాయకులు గ్రామసభలలో ప్రజలను పక్కదోవ పట్టించేలా వ్యవహరించడం సిగ్గుచేటని గత పదేళ్ల పాలనలో ఏ ఒక్క కుటుంబానకి రేషన్ కార్డు ఇవ్వకుండా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ పార్టీ నాయకులు ఈ రోజు ప్రజలకు గ్రామసభల ద్వారా నిజమైనఅర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా ప్రజలను తప్పుతోవ పట్టించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఇందులో అల్లూరి ప్రఫుల్ చందర్‌రెడ్డి, బద్దం పోతారెడ్డి, నానిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పోతన్న, మౌలాన, రాజేశ్వర్ రెడ్డి, నవనీత్‌రెడ్డి, తీగల విలాస్, మంగలి రమణకృష్ణ, నిశాంత్, ప్రశాంత్, మద్దెల సాయన్న తదితరులున్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఆడే గజేందర్



రిలే నిరాహార దీక్షలు చేపట్టిన కార్మికులు

విద్యుత్ శాఖ కార్మికులను రెగ్యూలర్ చేయాలి

ఆదిలాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. గురువారం జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 18ఏళ్ల నుంచి విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులను వెంటనే రెగ్యూలర్ పోస్టులోకి కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ నాయకులు కోరారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం దీనికి అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు. కాంట్రాక్ట్ కార్మిక చట్టం ప్రకారం పర్మినెంట్‌చేసే వెసులుబాటు విద్యుత్‌సంస్థకు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. దీన్ని పరిగణలోకి తీసుకుని కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఇందులో సదానందం, సంజీవ్‌నాయక్, సత్యం, విలాస్, వెంకటేష్, నరేష్, గణేష్, దేవిదాస్ తదితరులున్నారు.

నేతాజీ జయంతి వేడుకలు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ఏబీవీపీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను గురువారం ఆదిలాబాద్ ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వాతంత్రోద్యమ సమయంలో నేతాజీ చేసిన త్యాగాలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ప్రముఖ వైద్యులు కల్యాణ్ రెడ్డి అన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు యువత పాటు పడాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రవీణ్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్, నిఖిల్ పాల్గొన్నారు.

సదా మీ సేవలో...

పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నా మరియు కొత్త కాపీ బుక్ చేసుకోవడానికైనా ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..

ఆదిలాబాద్ - 93983 85917
ఇచ్చోడ - 85000 38312

అసిస్టెంట్ సర్కులేషన్ మేనేజర్: 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451

గ్రామ సభల్లో నిరసనల పర్వం

● గ్రామవార్డు సభల్లో పథకాల అర్హుల పేర్లు చదివిన అధికారులు ● తమ పేర్లు లేవని నిలదీసిన ప్రజలు



ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదంటూ నేరడిగొండలో నిరసన తెలుపుతున్న మహిళలు

నేరడిగొండ, జనవరి23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు నిర్వహించిన గ్రామసభలలో అర్హుల పేర్లు జాబితాలో పేర్లు లేనివారు నిరాశకు గురై అధికారులకు నిలదీశారు. గురువారం మండల కేంద్రంతో పాటు సావర్గం దర్బాతండా, గుత్పల్ల నారాయణ్‌పూర్, తేజాపూర్ గ్రామాలలో నిర్వహించిన గ్రామసభల్లో అర్హులైన తమ పేర్లు లేవని అనర్హుల పేర్లు ఉన్నాయని అధికారులను నిలదీశారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ తలరాత మారలేదన్నారు. గత 20 సంవత్సరాల నుంచి ఇందిరమ్మ గృహాలు మంజూరు కాలేదని సావర్గాం గ్రామస్థులు ఆరోపించారు. అనర్హుల పేర్లుజాబితాలో ఉండడంతో ఆందోళన చేపట్టారు.

● గ్రామసభలో రసాభాస

నేరడిగొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభ సమావేశంలో ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అర్హుల పేర్లు రాకుండా అనర్హుల పేర్లే ఎక్కువగా ఉన్నాయని మండిపడ్డారు. అనర్హుల పేర్లు తొలగించి అర్హుల పేర్లు చేర్చాలని డిమాండ్ చేశారు. వీరికి తోడుగా బీజేపీ మండల అధ్యక్షులు సాబ్లెసంతోష్‌సింగ్, యువ నాయకులు రాథోడ్‌రాజశేఖర్, షేక్‌బాబాల్, బాక్రె శేఖర్, ప్రజలు, వారికి యువకులు మద్దతుగా అధికారులతో మాట్లాడారు. మరోసారి సర్వే నిర్వహించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. జాబితాల్లో పేరులేని వారుమళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులుచెప్పడంతో శాంతించారు. ఆందోళన చేరిన వారిలో సంగీత, సరోజబాయి,సక్కుబాయి, సోనాబాయి, అనుబా యి, తోతబాయిగోవిందరావుఅధికారులు పాల్గొన్నారు.

బోథ్:మర్లపెల్లిలో గురువారం జరిగిన ప్రజాపాలన సమావేశంలో గందరగోళం చోటు చేసుకుంది.సమావేశం ప్రారంభంకాగానే అధికారులు ఇందిరమ్మఆత్మీయ భరోసాలబ్ధిదారుల జాబితానుచదివి వినిపించారు.అయితేజాబితాలో భూమిలేని నిరుపేదలకు బదులుగాభూములు ఉన్న రైతులపేర్లు రావడంతోసభలో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు సమావేశాన్ని ముగిసి పోయిందంటూ వెళ్లిపోవడం జరిగింది.గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న సమావేశాలలో ప్రజల నుంచి ప్రజావ్యతిరేకతతో అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారు.



జడ్పీ సీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

టీచర్ల జీపీఎఫ్ పెండింగ్ బిల్లులను చెల్లించాలి

ఆదిలాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల జీపీఎఫ్ 2023 సంవత్సరానికి గాను పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా శాఖ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. గురువారం జిల్లా జడ్పీ సీఈఓ జితేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 2023-24 గాను బిల్స్, వడ్డీ త్వరగా మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్‌సింగ్, నర్రనవీన్‌యాదవ్, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అడవిని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది

నేరడిగొండ, జనవరి23 (ఆంధ్రజ్యోతి): అటవి రక్షణ, అటవి సంపద గురించి నాగమల్యాల్, గోవిందపూర్ లక్ష్మీంపూర్, అద్దాల తిమ్మాపూర్ గ్రామాలలో జి.శ్రీనివాస్‌రెడ్డి ఫారెస్టురేంజ్ అధికారి టాస్క్‌ఫోర్స్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అడవిని రక్షించాల్సిన బాధ్యత అందరి పై ఉందని అన్నారు. అటవి రక్షణలో గ్రామస్థుల సహాకారం ఉండాల్సిన అవసరం ఉంది అని తద్వారా అడవిని కాపాడినట్లు అవుతుంది అని తెలిపారు. ఇందుకు గ్రామస్థుల సహాకారం కావాలని కోరారు. గ్రామస్థుల సహాకరం ఉంటేనే అటవి రక్షన సులువు అని గ్రామ గ్రామాన అందరికి తెలిపారు. ఎవరైనా కలప స్మగ్లింగ్‌కి పాల్పడితే సమాచారం అందించాలని, చట్టరీత్యా వారి పై కేసులు నమోదు చేస్తాం అని తెలపారు. సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ వసంత్‌కుమార్, ఎఫ్‌బీఓలు బి.సజన్‌లాల్, శ్యామ్‌సుందర్, జాదవ్‌సచిన్‌లు పాల్గొన్నారు.

కోయంబత్తూరులో ముగిసిన వర్క్ షాప్

అదిలాబాద్ అర్బన్/ఆదిలాబాద్ రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : డబ్ల్యూహెచ్ఓ వారి ఆదేశానుసారం జాతీయ క్షయ నిర్మూలన ప్రోగ్రాం వారి ద్వారా కోయంబత్తూరు నగరం ఏఐసీ (గాలి ద్వారా పరిసరాల నుంచి వ్యాపించే వ్యాధులను నిరోధించడం అనే అంశంపై)రెండు రోజుల పాటు నిర్వహించిన వర్క్ షాప్, ట్రైనింగ్ ముగిసింది. ఈ కార్యక్రమానికి రిమ్స్ ఆదిలాబాద్ నుంచి రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ జైసింగ్, పల్మనోలోజి మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ సందీప్ జాదవ్, మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ పద్మావాలి పాలంగె, ఇన్‌చార్జి ఇన్ఫెక్షన్ కంట్రోల్ సిమ్మి కుమారి, నర్సింగ్ ఆఫీసర్ పాల్గొన్నారు.



వర్క్ షాప్‌లో పాల్గొన్న జిల్లా వైద్యులు

జిల్లా కవులకు గిడుగు జాతీయ సాహిత్య సేవా పురస్కారాలు

ముథోల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): నిర్మల్‌కు చెందిన నిర్మల భారతి వ్యవస్థాపకులు, ప్రముఖ పద్య కవులు, వచన కవిత్వ రచయితలు, తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, బొందిడి పురుషోత్తమరావులు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం, దొడ్డి కొమురయ్య సాహితీ హాల్‌లో గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ శంకరం వేదిక సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు జాతీయ పురస్కారాలు పొందారు. తెలుగు భాష పరిరక్షణపై కవి సమ్మేళనం సభా కార్యక్రమాల్లో హైకోర్టు న్యాయమూర్తి డా. జస్టిస్ రాధారాణి, భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ అధ్యక్షులు కళారత్న డా. బిక్కికృష్ణ, గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ అధ్యక్షులు గిడుగు కాంతికృష్ణ, శంకరం వేదిక అధ్యక్షులు యాలవర్తి ధనలక్ష్మి, గిడుగు వారసురాలు, మనువరాలు సీతా మహాలక్ష్మి చేతుల మీదుగా గిడుగు జాతీయ సాహిత్య సేవా పురస్కారాలను అందుకున్నారు. గత 40 సంవత్సరాలుగా బొందిడి పురుషోత్తమరావు ప్రత్యూష, తెలుగు సంరక్షణ సమితి, తదితర సాహితీ సంస్థల ద్వారా సేవలను అందించారు. వనచ కవిత్వాన్ని అందించారు. బి. వెంకట్ నిర్మల భారతి, కవియాత్ర, తెలంగాణ రచయితల వేదికలతో పాటు వివిధ తెలుగు సాహిత్య సంస్థల ద్వారా విశేషమైన తెలుగు సాహితీ సేవలను అందించారు. గేయ, కథా, వ్యాసాలు, వచన కవిత్వమును సమాజానికి అందించారు. ఇందుకు గుర్తింపుగా ఈ పురస్కారాలను అందించినట్లు ఈ కవులు చెప్పారు. ప్రముఖ నిర్మల్ జిల్లా కవులు తోడిశెట్టి పరమేశ్వర్, నేరెళ్ల హనుమంతు, డా. దామెర రాములు, డా. ఉప్పు కృష్ణంరాజు, కామారపు జగదీశ్వర్, పోలీస్ భీమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



పురస్కారం అందుకుంటున్న కవి

గ్రామాల అభివృద్ధికి సహకారం ఉంటుంది

● బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్



తేజాపూర్‌లో భూమిపూజ చేస్తున్న అనిల్‌జాదవ్

నేరడిగొండ,జనవరి23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తేజాపూర్ గ్రామంలో గురువారం పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్. గ్రామ అభివృద్ధిలో భాగంగా తేజాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు, ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ బోథ్ నియోజక వర్గంలో ఉన్న అన్నిగ్రామాల అభివృద్ధికి ప్రత్యేక సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతానని అన్నారు. ఇందులో మాజీ ఎంపీపీ రాథోడ్‌సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పండరి, ప్యాక్స్ చైర్మన్ నానక్‌సింగ్, వీడీసీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, అనిల్ అన్న యువ సైన్యం అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌తో పాటుతదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పీఠికను ప్రార్థనలో చదివించాలి

బోథ్,జనవరి23 (ఆంధ్రజ్యోతి): విద్యా సంస్థల్లో భారత రాజ్యాంగం పీటికలో ప్రతిరోజు ప్రార్థనలో చదివించాలని దర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు కొండమడుగు గణేష్‌మహారాజ్ ప్రభుత్వాన్ని కోరారు.గురువారం మండల కేంద్రలోని పోస్టుఆఫీస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లక్ష పోస్టు కార్డులను పంపిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతిరోజు విద్యా సంస్థలు రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించాలని 26 జనవరి రోజున అంబేద్కర్ చిత్రపటాన్ని జాతీయ జెండా వద్ద ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణలో లక్ష మంది పౌరులు ముఖ్యమంత్రికి విషయ మై ఉత్తరాలు రాయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ధర్మసమాజ పార్టీ ఉపాధ్యక్షులు కందూరుసుధాకర్,గజానంద్,లక్ష్మణ్,బద్రినాయక్ తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నేరడిగొండ,జనవరి23 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ నుంచి ఆదిలాబాద్ వైపుకు ద్విచక్ర వాహనం పై గురువారం నార్నూర్ గ్రామానికి చెందిన ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని బోథ్ ఎక్స్‌రోడ్డు సమీపంలో డివైడర్‌ను ద్విచక్ర వాహనంతో ఢీకొనగా లాల్‌షా, 25 మడావి నితిన్ (25లకు గాయాలు కావడంతో అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కొనసాగుతున్న విద్యుత్ ఆర్టిజన్స్‌ల దీక్షలు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : టీవీఏసీ జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థలో ఆర్టిజన్స్‌ల వెంటనే కన్వర్షన్ చేయాలని ఆదిలాబాద్‌లోని విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. జేఏసీ నాయకులు రాథోడ్ సంజయ్ నాయక్ మాట్లాడుతూ విద్యా అర్హత ఆధారంగా కన్వర్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్స్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆర్టిజన్స్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

మొక్కజొన్న పంటకు తెగుళ్ల

బోథ్, జనవరి23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సోనాల గ్రామంలో మొక్కజొన్నకు అంతుపట్టని తెగులు సోకడంతో పంట ఎండిపోతుందని రైతులు ఆందోళన వ్యక్త పరుస్తున్నారు. అయితే మొక్కజొన్న లోపలికి వెళ్లి మందు పిచికారి చేసే అస్కారం లేక పోవడంతో కొంత మంది రైతులు డ్రోన్ ద్వారా మందులను పిచికారి చేయించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎండిపోయిన పంటను పరిశీలించి తెగులు నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వసంత పంచమికి

బాసరలో ఏర్పాట్లను పూర్తి చేయాలి

● అధికారులను ఆదేశించిన నిర్మల్ జిల్లా కలెక్టర్

నిర్మల్ అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : వసంత పంచమి వేడుకలకు బాసర ఆలయంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికాలను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాసర సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వసంతపంచమి పండుగను పురస్కరించుకొని ఫిబ్రవరి 2, 3వ తేదీల్లో బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని అంచనా వేసి తగిన విధంగా క్యూలైన్లను, అదనపు అక్షరాభ్యాస మండపాలను ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లలో చిన్నపిల్లలు, వృద్ధులకు పాలు, పండ్లను అందించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, బయో టాయిలెట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. దూరప్రాంతం నుంచి వచ్చే భక్తులకు వసతిసౌకర్యాన్ని కల్పించాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తే పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రెండు రోజుల పాటు భక్తులకు నిరంతరం అన్నదానం ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు సరిపడినంత ప్రసాదాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రైల్వేస్టేషన్, బస్టాండ్‌ల నుంచి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, తాగునీరు, మరుగుదొడ్లి వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ వాహనాల్లో పరిమితికి మించి భక్తులను రవాణా చేయనీయకుండ అధికచార్జీలు వసూలు చేయకుండా పోలీస్‌శాఖ సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. గోదావరినది, సరస్వతీ ఆలయం దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోదావరి ఘాట్ ప్రాంత ప్రదేశంలో నిరంతర పారిశుద్ధ్యాన్ని కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించి దుస్తులు మార్చుకునేందుకు వీలుగా గదులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో బాసర దేవాలయ ఈవో నవీన్ కుమార్, అసిస్టెంట్ ఈవో సుదర్శన్, భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి, మత్స్యశాఖ ఏడీ రాజ నర్సయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాలకు బీమా చెక్కు అందజేత

ముథోల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ముథోల్‌లోని ప్రాథమిక సహకార సంఘం బ్యాంక్‌లో పంట రుణాలు పొందిన రైతులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వీరి కుటుంబ సభ్యులకు బీమా చెక్కులను అందజేసినట్లు పీఏసీఎస్ బ్యాంక్ అధికారులు తెలిపారు. మండలంలోని విట్టోలి గ్రామానికి చెందిన లింగారావు, ఆష్ట గ్రామానికి చెందిన పోశెట్టి రైతులు పంట రుణాలు తీసుకున్నారు. రైతులు రుణం పొందేటప్పుడు బీమా చేశారు. రైతులు చనిపోవడంతో నామినీ ఉన్నవారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, అసిస్టెంట్ రిజిస్టర్ జగదీష్, మేనేజర్ రిచారాణి, డైరెక్టర్ గోపి పటేల్, పద్మ, సాయిరాం, తదితరులున్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదలకై శాంతియుత నిరసన

కుంటాల, జనవరి, 23 : (ఆంధ్రజ్యోతి) : ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో మండలంలోని కల్లూర్ వాసవీ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు.

ప్రజలను మభ్యపెట్టేందుకే గ్రామసభలు

● బీఆర్ఎస్ ముథోల్ సమన్వయ కమిటీ ప్రతినిధులు విలాస్ గాదేవార్,లోలం శ్యాంసుందర్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ ప్రతినిధి విలాస్ గాదేవార్

భైంసా, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాబోయే రోజుల్లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు అధికార కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభల పేరిట ప్రజలను మభ్యపెడుతోందని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ ప్రతినిధులు విలాస్ గాదేవార్, లోలం శ్యాంసుందర్‌లు ఆరోపించారు. గురువారం భైంసాలో పలు ప్రాంతాల పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అధికార పీఠం హస్తగతం చేసుకున్న రోజు నుంచి సంక్షేమ పథకాలు అందిస్తామని ఊరిస్తూ వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కార్ ఏడాది కాలం పూర్తయి పిదప వాటికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో సంబరపడ్డ ప్రజానీకం అర్హుల జాబితా ప్రకటనలతో నివ్వేరపోతోందన్నారు. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా సంక్షేమ పథకాల కోసం ప్రతి గ్రామం నుంచి వందలాదిగా దరఖాస్తులు రాగా వాటిల్లో నుంచి పదుల సంఖ్యలో అర్హులుగా ప్రకటించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. పలు ప్రాంతాల్లో అనర్హులే అర్హులుగా ఎంపికయ్యారని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోరకు గాను నిర్వహిస్తున్న గ్రామ సభల్లో అంతటా గందరగోళం నెలకొని ఉందన్నారు. అర్హుల జాబితాపై అక్షేపణలు అధికంగా ఉన్నాయన్నారు. గ్రామసభలు జరుగుతున్న ప్రతి చోట అధికారులతో దరఖాస్తుదారులు వాగ్వాదాలకు దిగడం, నిలదీతలకు పాల్పడటం జరుగుతోందన్నారు. సంక్షేమ ఫలాలు అందించే ప్రక్రియపై ప్రభుత్వానికి ఎంత మేర చిత్తశుద్ధి ఉన్న దరఖాస్తుదారులందరికీ వాటిని అందించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ రైతులందరికి వర్తింప చేయాలన్నారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా కేటాయింపుల్లో ప్రభుత్వ డొల్లతనం బయటపడుతోందన్నారు. ఎన్నికల హమీలను అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్న రేవంత్ సర్కార్ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికల్లో తీరని అన్యాయానికి పాల్పడుతోందని విమర్శించారు. ప్రభుత్వం తన తీరు మార్చుకొని దరఖాస్తుదారులందరి సంక్షేమ పథకాల్లో లబ్దిదారులు ఎంపిక చేసి న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వెల్లడించారు.

రసాభాసగా కాండ్లీ గ్రామసభ

లోకేశ్వరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాయపూర్ కాండ్లీ గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభ ప్రారంభమైన మొదటి నుంచి రసాభాసగా మారిపోయింది. గ్రామసభకు హాజరైన అధికారులను గ్రామస్తులు నిలదీశారు. గ్రామస్థులు మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు అన్ని ఇస్తానని ఎలక్షన్ కంటే ముందు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి ఇవ్వడం లేదని దాదాపు రాయపూర్ కాండ్లీ గ్రామంలో 70 శాతం మందికి 2 లక్షలపై రుణమాఫీ కాలేదన్నారు. అదేవిధంగా ఏ ఒక్క పథకం కూడా రాయపూర్ కాండ్లీ ప్రజలకు అందని ద్రాక్షలా మారిందన్నారు. రాయపూర్ కాండ్లీ గ్రామస్తులు, రైతులు, గ్రామసభ మీటింగ్‌ను జరగనివ్వమని అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. అధికారులు సర్ది చెప్పడంతో గ్రామసభ కొనసాగింది.



గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

శ్రీకాంత్ రెడ్డి, ప్రత్యేక అధికారి రామారావు, ఏవో రచన, ఏపీవో శిరీష రెడ్డి, ఎంఈవో రమణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, రెవెన్యూశాఖ సిబ్బంది, సీఐ మల్లేష్, ఎస్సై సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్నా రేషన్‌కార్డులు రాలేదేందుకని నిలదీత

ముథోల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు రాంటెక్, చింతకుంట తదితర గ్రామాల్లో గురువారం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. అయితే ముథోల్, రాంటెక్ గ్రామసభల్లో గ్రామస్తులు రేషన్ కార్డు జాబితాలో అర్హులైన పేర్లు రాలేదని అధికారులను ప్రశ్నించారు. అర్హులైన వారికి కాకుండా అనర్హులకు సైతం జాబితాలో పేర్లు వచ్చాయని ఆరోపించారు. దీనితో తహసీల్దార్ శ్రీకాంత్ ముథోల్ గ్రామసభలో అర్హులైన వారి పేర్లు వచ్చాయని, సాంకేతిక లోపంతో ఏమైనా కొందరి పేర్లు రాకుంటే ఆందోళన చెందవద్దన్నారు. గ్రామ పంచాయతీలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామని, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివ కుమార్,



వద్యాల్ గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో రాధా రాథోడ్

కొనసాగుతున్న గ్రామసభలు

సోన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సాకెర, సంగంపేట్, బొప్పారం, కూచన్‌పెల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామసభల్లో అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మల్లేష్, ఎంపీడీవో సురేష్, ఎంపీవో కలీం, ఆర్ఐ రఫీక్, ఏవో వినోద్, గ్రామ కార్యదర్శి ప్రియాంక, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నిరంతరంగా దరఖాస్తు చేసుకోవచ్చు

లక్ష్మణచాంద, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 21 నుండి 24 వరకు జరుగుతున్న గ్రామసభలలో రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలకు ఎవరైనా దరఖాస్తు చేసుకోలేకుంటే ఈ నెల 28వ తేదీ వరకు అందరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని, ఇంకా ఎవరైనా ఉంటే ఆ తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. గురువారం వద్యాల్ గ్రామంలో గ్రామసభ జరుగుతున్న సమయంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధి కోండ్ర నరేష్‌రెడ్డి గ్రామసభలలో దరఖాస్తు చేసుకోలేని వారికి ఈ నెల 28 వరకు అవకాశం ఉందా అని ప్రశ్నించారు. ఈ సందర్భంలో ఎంపీడీవో రాధా రాథోడ్‌ను వివరణ కోరగా పై విధమైన స్పష్టతను ఇవ్వటం గమనించదగినది. ఇదివరకు వచ్చిన నూతన రేషన్ కార్డులు, రేషన్ కార్డులలో అదనపు సభ్యుల నమోదుకు సంబంధించిన వివరాలను, రైతు భరోసా పథకం వర్తించని భూముల వివరాలను చదివి వినిపించారు. అందుకు సంబంధించిన అభ్యంతరాలను స్వీకరించారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి

నిర్మల్ రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ డయాగ్నొస్టిక్ అసోసియేషన్ కాల నిర్ణయ పట్టికను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ గురువారం రోజు బంజారాహిల్స్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ కుమార్, ఎం. ప్రవీణ్, తదితర జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.

అవల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

నిర్మల్ రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : అవల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేవూరి మంజుల కృష్ణమూర్తి దంపతులైన రేవూరి మంజుల పుట్టిన రోజు పురస్కరించుకొని శాంతినికేతన్ మానసిక దివ్యాంగుల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవల్ ఫౌండేషన్ సీఈవో బండారి రమేష్, సంస్థ డైరెక్టర్ చిన్నయ్య, ప్రిన్సిపాల్ ఎస్. సాయిప్రసాద్, టీచర్ రేఖ పాల్గొన్నారు.

'నాడు ఇచ్చింది కాంగ్రెస్సే.. నేడు ఇచ్చేది కాంగ్రెస్సే'

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : నాడు నిరుపేద ప్రజలకు ఇళ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నేడు సైతం పేదలకు ఇళ్లు ఇచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని నిర్మల్ మున్సిపల్ కౌన్సిల్ మాజీ ఫ్లోర్ లీడర్ అయ్యన్నగారి పోశెట్టి అన్నారు. గురువారం నిర్మల్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో 111 మంది రేషన్ కార్డుల కోసం, 47 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారన్నారు. అర్హులైన లబ్ధిదారులకు కచ్చితంగా తమ ప్రభుత్వ హయాంలో న్యాయం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాల మాట నమ్మి ప్రజలు ఆందోళన చెందవలసిన పని లేదన్నారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు.

'స్వాతంత్రం వేరు.. గణతంత్రం వేరు'

నిర్మల్ అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ఇప్పటి వరకు ఈ దేశంలో పాలకవర్గాలందరూ స్వాతంత్ర దినోత్సవాన్ని, గణతంత్ర దినోత్సవాన్ని ఒకేలా నిర్వహిస్తున్నారు. అవి రెండు వేరు వేరు అని ధర్మ సమాజ్ పార్టీ నిర్మల్ జిల్లా కన్వీనర్ రామగిరి రవీందర్ అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాజులపేటలో సమావేశం ఏర్పాటు చేసి, పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ సభ్యులు కల్లూర్ సుధకార్ మహారాజ్, సొన్న భూమేష్, సిలారి శ్రీనివాస్, కుందూరు వినోద్, కత్తి శేఖర్ మహరాజ్‌లు పాల్గొన్నారు.

నేడు తానూర్ మండలానికి ముథోల్ ఎమ్మెల్యే రాక

తానూర్ , జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండలానికి శుక్రవారం ఎమ్మెల్యే రాంరావుపాటిల్ హాజరుకానున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి తెలిపారు. మండలంలోని మోగిలి గ్రామంలో నిర్వహించే గ్రామ సభలో పాల్గొని, అనంతరం కమ్యూనిటీ సెంటర్ పథకంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా కోలూర్‌లో జరిగే మహాలక్ష్మీ జాతరలో సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

లింబా (కె)లో గ్రామసభలు

కుంటాల, జనవరి, 23 : (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింబా(కే), సూర్యాపూర్ తదితర గ్రామాలలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో రహీం, పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేకాధికారులు అర్హుల జాబితాను చదివి వినిపించారు.

క్యాంపస్ కబుర్లు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆర్జీయూకేటీ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

బాసర, జనవరి23 (ఆంధ్రజ్యోతి): బాసర ఆర్జీయూకేటీ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు టీమ్ వైకింగ్స్ విష్ణు నేషనల్ కాంక్రీట్‌కానో (వీఎన్‌సీసీ) పోటీలో విశేష ప్రతిభ కనరిచారు. జాతీయస్థాయి ఈ పోటీల్లో రెండో బహుమతి సాధించారు. వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ విద్యార్థులను ఆ విష్కరణ, జట్టు కృషితో విశ్వవిద్యాలయ నిబద్ధతను హైలైట్ చేస్తూ టీమ్ వైకింగ్స్ అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు అభినందించారు. 14 మందిసభ్యులు జట్టు వైకింగ్స్ నర్సాపూర్‌లోని బి.వి. రాజు ఇనిస్టిట్యూట్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక పోటీలో అత్యుత్తమ విజయాన్ని సాధించింది. తేలికైన కాంక్రీట్ పడవను రూపొందించడం, నిర్మించడం ద్వారా బృందం అసాధారణమైన ఇంజనీరింగ్ నైపుణ్యాలను ప్రదర్శించింది. 18 జట్లలో టీమ్ వైకింగ్స్, ఎండ్యూరెన్స్ టెస్ట్, రిపోర్ట్ సమర్పణ కేటగిరిలో రెండో స్థానంలో ఉన్న అవార్డులతోపాటు మత్తం రెండవ బహుమతిని పొందింది. ఈ విషయం ఆర్జీయూకేటీ విద్యార్థులు, అధ్యాపకుల అసాధారణమైన ప్రతిభను అంకితభావాన్ని వీసీ కొనియాడారు. విద్యాపరమైన నైపుణ్యం, వినూత్న స్ఫూర్తికి విశ్వవిద్యాలయ ఖ్యాతిని బలోపేతం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసోసియేట్ డీన్ డా. మహేష్, సివిల్ ఇంజనీరింగ్ హెచ్ఓడీ డాక్టర్ ఖలీల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవార్డు సాధించిన విద్యార్థులతో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్



కుభీర్‌లో అధికారులను, నాయకులను నిలదీస్తున్న గ్రామస్థులు

కుభీర్‌లో గ్రామసభ బహిష్కరణ

● అధికారుల లేరంటూ రసాభాస


కుభీర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అనర్హులను ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంపిక చేశారని ఆరోపిస్తూ కుభీర్ మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులు, యువజన సంఘం నాయకులు, గ్రామస్థులు గ్రామసభను బహిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాల మంజూరు కోసం గురువారం మండల కేంద్రమైన కుభీర్‌తో పాటు మండలంలోని పార్డి(కే) మార్లగుండా, చాత, కస్రాతో పాటు తొమ్మిది గ్రామపంచాయతీల్లో సభలు నిర్వహించారు. మేజర్ జీపీ కుభీర్‌లో అధికారులు రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు ఆత్మీయ భరోసా పథకాలకు ఎంపికైన వారిపేర్ల లిస్టును సూచన బోర్డులకు అతికించి, వారి పేర్లను చదివి వినిస్తుండగా ఏకపక్షంగా ఎలా ఎంపిక చేస్తారని గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్కడికి వచ్చిన భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావుపటేల్ గ్రామస్థులను సముదాయించిన వినలేదు. తగ్గేదేలే అంటూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులు గ్రామసభను శుక్రవారానికి వాయిదా వేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని సముదాయించారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవనీత్‌కుమార్, ఎంపీవో మోహన్‌సింగ్, డీటీ అశోక్, ఎస్సై రవీందర్, నాయకులు ఏశాల దత్తాత్రి, నాగేష్, మల్లేష్, శ్రీకర్, కందూర్ శ్రీనివాస్, రావుల చంద్రశేఖర్, కనకయ్య, బంకబాబు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో న్యూస్



రోడ్డుపైనే క్రయవిక్రయాలు చేస్తున్న వ్యాపారులు

రోడ్డుపైనే దర్జాగా దందా!



ఆదిలాబాద్ పట్టణ పరిధిలోని మార్కెట్ ప్రధాన రహదారిపైనే కూరగాయల హోల్‌సేల్ వ్యాపారం దర్జాగా సాగుతోంది. వ్యాపారం చేసుకోవడానికి ప్రత్యేకంగా దుకాణ సముదాయాలు ఉన్నా ఉన్నప్పటికీ రోడ్డుపైనే దర్జాగా వ్యాపారం సాగిస్తుండడంతో వేకువ జామున వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. లాండసాంగి వెళ్లే మార్గంలో ఉన్న కూరగాయల మార్కెట్‌లోనే వ్యాపారం జరుపుకునేలా అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

● (ఆంధ్రజ్యోతి ఆదిలాబాద్ స్టాఫ్‌ఫొటోగ్రాఫర్)





నేతాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులు



● విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న గ్రామస్థులు



జైహింద్ అనే నినాదం ఆకారంలో విద్యార్థులు

సుభాష్‌చంద్రబోస్ జీవితం స్ఫూర్తిదాయకం

భైంసా, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్రోద్యమ సమయంలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించి దేశభక్తిని చాటుకున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు విలాస్ గాదేవార్, టౌన్ పోలీసు సీఐ గోపినాథ్, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జల్‌వార్ వెంకటేశ్, భైంసా అధ్యక్షుడు డా.మహిపాల్, బీజేపీ భైంసా అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, మాజీ అధ్యక్షుడు గాలి రవి, ఎంసీటీ చైర్మన్ డా.నగేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్య సంగ్రామంలో సుభాష్ చంద్రబోస్ మార్గదర్శకమైన తీరుతో ఆదర్శకంగా పోరుబాట నిర్వహించాడని పేర్కొన్నారు. దేశ సేవకు అంకితభావంతో వ్యవహరించాడన్నారు. నేటి యువతరం జాతీయ భావాలను పెంపొందించుకొని దేశసేవకు బాధ్యతాయుత భాగస్వామ్యం అందించాలన్నారు. ఈ సందర్భంగా కిసాన్‌గల్లి ప్రాంతంలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి డా. ముత్యంరెడ్డి, నేతాజీ యువజన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సట్లావార్ సాయినాథ్, దొమకొండవార్ రాజు, ఉపాధ్యక్షుడు స్వామి, కోశాధికారి సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

● విజయ ఉన్నత పాఠశాలలో..

నిర్మల్ అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): నిర్మల్‌లోని విజయ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ నాయకుడు ఆజాద్ హింద్‌ఫౌజ్ స్థాపకుడు అయిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మం చిర్యాల నాగభూషణం, ప్రిన్సిపాల్ సామ మోహన్ రెడ్డిలు మాట్లాడు తూ సుభాష్‌చంద్రబోస్ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ పుట్టినరోజు తప్ప మరణం లేని గొప్ప నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని అతను ఇచ్చిన జైహింద్ నినాదాన్ని గుర్తుచేస్తూ, విద్యార్థులు 'జైహింద్' ఆకారంలో కూర్చున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్భంగా మండలంలోని అనంతపేట్ గ్రామంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి గ్రామస్థులు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కళాకారుడు పోలీస్ భీమేష్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో నేతాజీ చేసిన కృషి, త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో బొడిగె కిషన్, బెజ్జెంకి రాజేశ్వర్, సిహెచ్. రమణ, సంగెం పెరుమాళ్ళు, చింటు, వినోద్, గంగాధర్, ఎస్. భీమేష్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని కడ్తాల్ గ్రామంలో నేతాజా సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర పోరాటంలో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడని, ఆజాద్ హిందు ఫౌజ్ స్థాపించి తెల్ల దొరల గుండెల్లో నిద్రించిన ధీరుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఇందులో అశోక్, నారాయణ, దినేష్, గంగాధర్, సాయన్న, సాగర్, ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.

కుంటాల: మండల కేంద్రం కుంటాల శాంతినికేతన్ పాఠశాలలో గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరని. నేతలాజి యొక్క శక్తిని, దేశభక్తిని జ్ఞాపకం చేసుకోవడానికి, గౌరవించుకోవడానికి ప్రతీ సంవత్సరం జనవరి 23న ఆయన జయంతి జరుపుకుంటామని ప్రిన్సిపాల్ సంతోష్ అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆర్మీ వేషధారణలో ఆకట్టుకున్నారు.



కుంటాల శాంతినికేతన్ పాఠశాలలో ఆర్మీ వేషధారణలో విద్యార్థులు



భైంసాలో మాట్లాడుతున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు విలాస్ గాదేవార్

సనాతన ధర్మం ఒక జీవన విధానం

భక్తి



ప్రవచనాలు ఇస్తున్న సంత్‌శ్రీ నారాయణ్ మహారాజ్

సిరికొండ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విశిష్టమైన ప్రాచీన సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సంత్‌శ్రీనారాయణ్ మహరాజ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం సనాతన ధర్మ సేవా సమితి 1వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు పలు వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం చేశారు. భక్తి మార్గమే ముక్తి మార్గమని, సన్మార్గంలో ప్రయాణిస్తే ఎలాంటి కష్టాలనైన ఎదుర్కొనే శక్తిని దేవుడు ప్రసాదిస్తాడని ఆయన భక్తుల నుద్దేశించి ప్రవచించారు. ప్రతి ఒక్కరు ధర్మరక్షణనకు కట్టుబడి ఉండాలని సూచించారు. స్వధర్మాన్ని మించిన దైవం లేదన్నారు. సనాతన ధర్మం అనేది మన జీవన విధానంలో అంతర్లీనంగా ఉండాలని సూచించారు. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు భారతీయ ఆత్మగా అభివర్ణించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ వ్యాసకర్త శివకుమార్, సనాతన హిందూ ధర్మా సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు





కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకీ షర్మిలకు ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న ఆలయ అధికారులు, వైదిక బృందం

వసంత పంచమి వేడుకలకు రండి

● కలెక్టర్, ఎస్పీలకు ఆహ్వాన పత్రాలు అందజేసిన ఆలయ అధికారులు

బాసర, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): బాసర సరస్వతి అమ్మవారి దేవస్థానంలో ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు జరిగే వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని గురువారం ఆలయ అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు ఆహ్వాన పత్రాలు అందించారు. జిల్లా కార్యాలయంలో కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలిసి వేడుకలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉత్సవాల ఏర్పాట్ల గురించి ఆరాతీశారు. వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏర్పాట్ల గురించి ఆలయ అధికారులు వివరించారు. అనంతరం ఎస్పీ జానకీ షర్మిలను సైతం కలిసి ఆలయ అధికారులు ఆహ్వాన పత్రాన్ని అందించి ఉత్సవాలకు రావాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శరత్ పాఠక్, ఆలయ ఏఈవో సుదర్శన్ గౌడ్, స్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్, ప్రధాన అర్చకులు సంజీవ్ మహారాజ్, ఆలయ పీఆర్వో నారాయణ పటేల్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించే వరకూ పోరాటం

● వేల గొంతులు, లక్ష డప్పుల సన్నాహక సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



డప్పుతో దరువేస్తున్న మందకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఆదిలాబాద్‌రూరల్, జనవరి23 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధించే వరకూ పోరాటం ఆపేది లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని గురువారం స్థానిక ఎస్టీయూ భవన్‌లో నిర్వహించారు. కార్యక్రమ ముఖ్యఅతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు. అంతకుముందు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుంచి భారీ ప్రదర్శన చేపట్టారు. అం బేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. నేతాజీ చౌక్ మీదుగా ఎస్టీయూ భవన్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు ప్రసంగించారు. వర్గీకరణ ప్రాధాన్యతను వివరించారు. ఉద్యమ గీతాలు ఆలపిస్తూ ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను సాధించేంత వర కు పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఫిబ్రవరి 7న వేల గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, లక్ష లాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ప్రాధాన్యత ను వివరిస్తూ స్వప్నం సాకారమయ్యేంత వరకు పోరాడతామని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ, నాయకులు జిల్ పెల్లి నవీన్ గాయక్వాడ్ సూర్యకాంత్, సుభాష్, స్వామి, బాలాజీ, మనోజ్ ప్రేమేందర్ పాల్గొన్నారు.



పాల్గొన్న నాయకులు

'కేబుల్ డిష్ ఆపరేటర్లు పోల్‌చార్జీలు వెంటనే చెల్లించాలి'

ఆదిలాబాద్, జనవరి23 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖ పోల్స్ మీదుగా కేబుల్ తీసుకెళ్తున్న ఆపరేటర్లు వెంటనే పోల్‌చార్జీలను చెల్లించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ జేఆర్‌చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అందరి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. డిష్ ఇంటర్నెట్ కంపెనీలు ఎన్ని పోల్‌ల మీదుగా కేబుల్ వైర్లను తీసుకెళ్తున్న విషయాన్ని రాతపూర్వకంగా తెలపాలని తెలిపారు. ఈనెల 31 వరకు పోల్ చార్జీలు చెల్లించి సమాచారాన్ని అందించాలని సూచించారు. లేదంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.


CLASSIFIEDS

CHANGE OF NAME

I, KAMMARI LAXMI (OLD NAME) R/O HNO: 3-40, MANDAPALLY, PEMBI, NIRMAL, TS I HAVE CHANGED MY SURNAME AS KANCHARI LAXMI (NEW NAME) W/O KANCHARI RAMULU

AJZ

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజు... క్లాసిఫైడ్స్



పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవలసిన నెంబరు :-
ఆదిలాబాద్ : 99854 11291, నిర్మల్ : 80966 77672

andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్టం 32.8 కనిష్టం 15.5

ఆంధ్రజ్యోతి

నిర్మల్ జిల్లా వార్తలు

8

శుక్రవారం 24 జనవరి 2025



ఎస్పీకి వసంత పంచమి వేడుకలకు ఆహ్వానం



నిర్మల్ రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో వసంత పంచమి వేడుకలు వచ్చే నెల ఒకటి నుంచి మూడు వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రోజు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిలకు బాసర వేద పండితులు వచ్చి ఆశీర్వదించి, ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు పాల్గొన్నారు.



భూముల రీ సర్వేకు రంగం సిద్ధం

- జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆరు గ్రామాల ఎంపిక
- వెలుగు చూడనున్న అక్రమాలు
- తేలనున్న ప్రభుత్వ, ప్రైవేటు భూముల లెక్కలు
- రంగంలోకి దిగనున్న సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు
- సర్వే అధికారులకు ఈ నెల 30న శిక్షణ
- జిల్లాలో 4656 ఎకరాల భూముల రీ సర్వే

నిర్మల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ, ప్రైవేటు భూముల లెక్కలు తేల్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. జిల్లాలో గందరగోళంగా మారిన కొన్ని గ్రామాల భూముల లెక్కలను నిగ్గుతేల్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే పేరిట చేపట్టబోతున్న కార్యక్రమాన్ని జిల్లాలో కూడా కొన్ని గ్రామాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆరు గ్రామాలను అధికారులు ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో మరో పదిరోజుల అనంతరం సర్వేయర్‌లు సర్వే చేపట్టనున్నారు. దీని కోసం గానూ పూర్తిస్థాయిలో సాంకేతికతను ఉపయోగించుకోబోతున్నారు. సాంకేతిక సహకారం కోసం అవసరమయ్యే అన్ని రకాల పరికరాలను సైతం ప్రభుత్వం సమకూర్చబోతోంది. ఇప్పటి వరకు రికార్డుల్లో ఉన్న భూముల విస్తీర్ణం ఒకరకంగా, క్షేత్రస్థాయిలో ఉన్న భూముల లెక్కలు మరో రకంగా ఉండడంతో గందరగోళ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే పలుసార్లు సర్వేలు జరిపినప్పటికీ సాంకేతిక లోపాల కారణంగా ఆ సర్వేలన్నీ నిష్ఫలమయ్యాయన్న ఆరోపణలున్నాయి. ముఖ్యంగా సర్వే నంబర్‌లకు సంబంధించి బై నంబర్‌లతోనే విస్తీర్ణాలకు సంబంధించిన లెక్కలన్నీ గందరగోళంగా మారాయంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇక పకడ్బందీగా సరికొత్త సర్వే పరికరాలతో సాంకేతికతను ఉపయోగించుకొని రీ సర్వే చేపట్టాలని భావించింది. ఇందుకు అనుగుణంగా శాటిలైట్ సహకారాన్ని కూడా వినియోగించబోతున్నారు. ప్రస్తుతం విధానంను పక్కన పెట్టి జీపీఎస్ పరికరాలతో అధిక ఫ్రీక్వెన్సీ పరికరాలతో సర్వేను చేపట్టబోతున్నారు. మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు భూముల లెక్కలన్నింటినీ సర్వే నంబర్‌లు, బై నంబర్‌లతో నిర్ధారించి భోగస్ లెక్కల గుట్టును రట్టు చేయనున్నారు.



ప్రయోగాత్మకంగా ఆరు గ్రామాల ఎంపిక

కాగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆరు గ్రామాలను ఎంపిక చేశారు. అర్బన్ పరిధిలోని విశ్వనాథ్‌పేట్, నిర్మల్ రూరల్ మండలంలోని అనంతపేట్, దిలావర్‌పూర్ మండలంలోని సిర్గాపూర్, సోన్ మండలంలోని గంజాల్, లోకేశ్వరం మండలంలోని హవర్గా, మామడ మండలంలోని పొన్కల్ గ్రామాలను ఈ పైలెట్ ప్రాజెక్టు కోసం ఎంపిక చేశారు. ఈ ఆరు గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భూములను ప్రస్తుతం ఉన్న రికార్డుల ప్రకారమే గాకుండా పాత రికార్డులను సైతం పరిగణలోకి తీసుకొని సర్వే చేపట్టబోతున్నారు. అధికారులంతా ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో సర్వే చేసే సమయంలో అటు గ్రామస్థులు, ఇటు రెవెన్యూ అధికారుల సమక్షంలోనే సర్వే చేపట్టబోతున్నారు.

పైలెట్ ప్రాజెక్టు కింద ఆరు గ్రామాల ఎంపిక

రాజేశ్వర్ రాథోడ్, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్



ఈ విషయమై సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వర రాథో డ్‌ను సంప్రదించగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబనున్న రీసర్వే కోసం పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని ఆరు గ్రామాలను ఎంపిక చేశామని తెలిపారు. 1923 యాక్ట్ ప్రకారం ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి భూములను సర్వే చేయాలి. కానీ జిల్లాలో 100 సంవత్సరాల నుంచి సర్వే చేయలేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న భూముల రీ సర్వేను త్వరలో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

సర్వే అధికారులకు ఈ నెల 30న శిక్షణ

భూముల రీసర్వేకు సంబంధించి చేపట్టే పూర్తిస్థాయి కార్యాచరణపై జిల్లాలోని సర్వే అధికారులందరికీ ఈ నెల 30న హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన శిక్షణను ఇవ్వనున్నారు. అలాగే వీరికి ఆధునిక సర్వే పరికరాలను కూడా సమకూర్చి శాటిలైట్ విధానంలో సర్వేను అప్‌లింక్ చేసే అంశాన్ని కూడా వివరించబోనున్నారు. ఈ శిక్షణ అనంతరం జిల్లాకు చేరుకున్న సర్వేయర్‌లంతా పకడ్బందీగా రంగంలోకి దిగనున్నారు. అయితే సర్వేను గ్రామాల్లో బహిరంగంగా చేపట్టి స్థానికుల అభ్యంతరాలను సైతం పరిగణలోకి తీసుకునే అవకాశాలున్నాయంటున్నారు. ఈ సర్వే కారణంగా ఇక నుంచి భూతగదాలు, భూ సమస్యలు తలెత్తకుండా చూడబోతున్నారంటున్నారు. సరిహద్దుల నిర్ధారణ జరగనుండడమే కాకుండా భూముల విభజన కూడా సర్వేనంబర్‌ల ఆధారంగా జరగబోనుంది. ఇప్పటికే సరిహద్దులు, బై నంబర్‌ల సమస్యలపై చాలా మంది రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఇక నుంచి అలాంటి పరిస్థితి ఉండబోదని అంటున్నారు.

జిల్లాలో 4656 ఎకరాల భూముల రీ సర్వే

కాగా జిల్లాలో మొత్తం 4656 ఎకరాల భూములను రీ సర్వే చేయనున్నారు. విశ్వనాథ్‌పేట్‌లో 673.29 ఎకరాలు, అనంతపేట్‌లో 721.36 ఎకరాలు, దిలావర్‌పూర్ మండలంలోని సిర్గాపూర్‌లో 1160.02 ఎకరాలు, సోన్ మండలంలోని గంజాల్ గ్రామంలో 792.36 ఎకరాలు, లోకేశ్వరం మండలంలోని హవర్గా గ్రామంలో 876.25 ఎకరాలు, మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో 433.05 ఎకరాల భూములకు రీ సర్వే చేపట్టబోతున్నారు. సర్వే అండ్ బౌండరీ యాక్ట్ ప్రకారం ప్రతి 30 సంవత్సరాలకు ఒకరసారి ప్రభుత్వ, ప్రైవేటు భూముల సర్వే చేయాల్సి ఉంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో గత 100 సంవత్సరాల నుంచి భూముల సర్వే చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎట్టకేలకు భూములను పూర్తిస్థాయిలో సర్వే చేపట్టేందుకు నిర్ణయించింది. మొదట ఆరు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఇక్కడ సర్వేను నిర్వహించబోతున్నారు.



సర్వే పని తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్ (ఫైల్)

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

ముథోల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌లోని భైంసా - బాసర రహదారిపై పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. గురువారం ముథోల్ సీఐ మల్లేష్ నేతృత్వంలో ఎస్సై సంజీవ్ ఆధ్వర్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా సంబంధిత పత్రాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఖేలో భారత్ క్రీడోత్సవాలు ప్రారంభం



క్రీడాకారులతో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్

నిర్మల్ అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని దేవరకోట ఆలయంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేలో భారత్ క్రీడోత్సవాలను మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి క్రీడలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా వారిలో శారీరక దృఢత్వాన్ని ఏర్పరుస్తాయని, తద్వారా విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి కలుగుతుందన్నారు. ఏబీవీపీ విద్యార్థుల్లో దేశభక్తితో పాటు సమాజం పట్ల బాధ్యతను నేర్పిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి క్రీడలు మరిన్ని నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆటల పోటీలు ప్రారంభం

సోన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోన్ మండలంలోని సిద్దులకుంట గ్రామ ఉన్నత పాఠశాలలో ఉప ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరరావు ఆటల పోటీలు ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, క్రికెట్, బాలికులకు ముగ్గులు, తాడాట మొదలైనవి ఉంటాయని, శరీర దారుఢ్యానికి ఆటలు చాలా అవసరమని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరరావు, ఉపాధ్యాయులు కడారి దశరథ్, భూమారెడ్డి, టి. నరేందర్, ముర్తుజా ఖాన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మానసిక అంగవైకల్య కేంద్రాన్ని సందర్శించిన సైకియాట్రిస్ట్‌లు

నిర్మల్ రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండాపూర్‌లో గల శాంతినికేతన్ మానసిక అంగవైకల్య కేంద్రాన్ని సైకియాట్రిస్ట్‌లు డాక్టర్ సుఊర్, డాక్టర్ మానస సందర్శించినట్లు తెలిపారు. సందర్భంగా వారు కేంద్రంలోని విద్యార్థులందరినీ వ్యక్తిగతంగా పరిశీలన చేసి వారి మనో వైకల్య సమస్యలను విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి మానసిక ధైర్యాన్ని ఇచ్చినట్లు తెలిపారు.

ఉన్నత ఆశయంతో చదివి గుర్తింపు పొందాలి

- కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు పాఠాల బోధనలో కలెక్టర్ అభిలాష అభినవ్



సోన్ కేజీబీవీ పాఠశాల విద్యార్థులను ప్రశ్నిస్తున్న కలెక్టర్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

నిర్మల్ అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం స్థానిక సోఫీ నగర్ సమీపంలోని నిర్మల్ గ్రామీణం, సోన్ కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. ప్రతిరోజు భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం తరగతి గదిలో కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మమేకమై వారికి అభ్యాసం, లక్ష్యాలు, సబ్జెక్టుల వారీగా పాఠాలు బోధించి సూచనలు చేశారు. గణితం ప్రశ్నలను అడిగి విద్యార్థులతో బోర్డుపై జవాబులను చేయించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో కేజీబీవీల కోఆర్డినేటర్ సలోమి కరుణ, ప్రత్యేక అధికారులు సుజాత, లతాదేవి, తహసీల్దార్ రాజు, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాసర ఆర్జీకేటీయూలో మెరుగైన వసతులు కల్పించాలి

బాసర ఆర్జీకేటీయూలో మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ ఆర్జీకేటీయూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వర్సిటీలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్జీకేటీయూలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, వర్సిటీ అభివృద్ధి, మరమ్మతుల పనులన్నీ పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో బాసర ఆర్జీకేటీయూ కార్యాలయ పర్యవేక్షకులు ప్రొఫెసర్ రణధీర్, భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి, డీఆర్డీవో విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావో పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

బేటీ బచావో బేటీ పడావో దశాబ్ది ఉత్సవాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ, మహిళా సాధికారత కేంద్రం (మిషన్ శక్తి) బేటీ బచావో బేటీ పడావో దశాబ్ది ఉత్సవాల వేడుకలను 22వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు 45 రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్, డీఆర్డీవో విజయలక్ష్మి, మహిళా సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

సారంగాపూర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం మండలంలోని చించోలి(బి) గ్రామ సమీపంలో గల ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రోడ్డు భద్రత మాసో త్సవాల్లో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాహన చోదకులందరికి కంటి చూపు అత్యంత కీలకమని, కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వాహన చోదకులందరికి కంటి పరీక్షలను నిర్వహించి దృష్టి లోపాలను వెలికి తీయడంతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని పేర్కొన్నారు. రెండు రోజులపాటు చేపట్టనున్న కంటి వైద్యశిబిరంలో వాహన చోదకులందరికీ కంటి పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్‌ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, తగిన చర్యలను చేపట్టడం ద్వారా 20 వరకు ప్రమాదకర ప్రాంతాలను ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. రక్తదానం చేసిన సిబ్బందిని అభినందించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు ముర్తుజా అలీ, రానా, అక్షయ్, రజినీకాంత్‌లు, డీఎంహెచ్‌వో రాజేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌కుమార్, తహసీల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

అడవులు నరికిన ముగ్గురికి 14 రోజుల రిమాండ్

ఖానాపూర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ మండల అడవుల్లో గత నెల 19వ తేదీన జరిగిన వనమేధానికి కారణమైన ముఠాలోని ముగ్గురికి ఖానాపూర్ కోర్టు జడ్జి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు ఎఫ్ఆర్‌వో కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సదరు దుండగులు గండిగొప్పుల నగేష్, దోసండ్ల శ్రీనివాస్, మధిర రాజగోపాల్‌లను బుధవారం సాయంత్రం అరెస్ట్ చేయగా వారిని గురువారం మధ్యాహ్నం ఖానాపూర్ కోర్టు మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచినట్లు పేర్కొన్నారు. వారు చేసి నేరానికి గాను జడ్జి వారికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించగా వారిని నిర్మల్ జైలుకు తరలించినట్లు ఎఫ్ఆర్‌వో కిరణ్‌కుమార్ తెలిపారు. అడవులకు హాని తలపెట్టే ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదని ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌వో హెచ్చరించారు.

ఆంగ్లభాషలో నైపుణ్యం చూపిన విద్యార్థికి సన్మానం

సోన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కడ్తాల్ గ్రామ ఉన్నత పాఠశాల ఆంగ్ల భాష నైపుణ్య పోటీల్లో మొదటి బహుమతి పొందింది. ఈ సందర్భంగా గురువారం టీచర్ కొట్టే శైలజ, విద్యార్థిని చైత్రలను సన్మానించారు.

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన



నిర్మల్ రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీ ఆదివాసి గూడలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, రేషన్ కార్డుల సంబంధిత సమస్యలపై గ్రామస్తులు పట్టణంలోని మున్సిపాలిటీ, తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంభు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆనంద్ రావు, సూర్యభాను, భీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

చింతకుంట పాఠశాలను సందర్శించిన డీఈవో



విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలిస్తున్న డీఈవో

ముథోల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చింతకుంట ప్రాథమిక పాఠశాలను గురువారం జిల్లా విద్యాధికారి రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థు హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు.

పదిలో మంచి ప్రతిభను కనబరచాలి



విద్యార్థులకు సూచనలు చేస్తున్న డీఈవో

లోకేశ్వరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండల కేంద్రంతో పాటు కనకాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను జిల్లా విద్యాధికారి ఆకస్మికంగా సందర్శించారు. గురువారం ఉదయం లోకేశ్వరం పాఠశాలకు చేరుకొని పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రామారావు విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ... రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ కష్టపడి ప్లాన్ ప్రకారం చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారి పైన ఉపాధ్యాయులు ప్రత్యేకమైన దృష్టి పెట్టి పరీక్షలకు సంసిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాల మరుగుదొడ్లు, అదేవిధంగా తాగునీటి వసతులను పరిశీలించారు.

సేవాలాల్ జయంతి రోజున సెలవు ఇవ్వాలి

నిర్మల్ రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : సేవాలాల్ జయంతి రోజు సెలవుదినంగా ప్రకటించాలని రాష్ట్ర అధ్యక్షులు దశరథ్‌నాయక్ కోరారు. బంజారా ఆఫీసర్స్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్‌కి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు.

సదా మీ సేవలో...

పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నా మరియు కొత్త కాపీ బుక్ చేసుకోవడానికైనా ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..

నిర్మల్ - 99854 03060
భైంసా - 81258 56776

అసిస్టెంట్ సర్కులేషన్ మేనేజర్: 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451